క్లుప్తంగా

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



అమ్రాబాద్: మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడప తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ పథకాలను తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రణీత, మండల అధ్యక్షుడు హరినారాయణగౌడ్, మాజీ సర్పంచ్ అంజమ్మ తదితరులు ఉన్నారు.

28న బోనాల ఉత్సవం

లింగాల: మండల కేంద్రంలో ఈ నెల 28న పోచమ్మ బోనాల ఉత్సవం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కోనేటి తిర్పతయ్య పేర్కొన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో బోనాల వేడుకలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో బోనాలను నిర్వహించడం ఆనవాయితీ అని ఇందులో భాగంగా 27వ తేదీ రాత్రి కోటమ్మ మైసమ్మకు ప్రత్యేక పూజలు, 28న పోచమ్మ అమ్మవారికి బోనాలు, 29న వన మహోత్సవం నిర్వహిస్తునట్లు వివరించారు. సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, పాల్గొన్నారు.

స్థలం కేటాయింపు

కల్వకుర్తిరూరల్: విశ్వబ్రాహ్మణులకు సంఘం భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మంగళవారం 500 గజాల స్థలాన్ని కేటాయిచారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి ఎంపీపీ మనోహరా, వెల్దండ జెడ్పీటీసీ విజితారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, మార్కెట్ డైరెక్టర్ గంగాధరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేయొద్దు

అచ్చంపేట రూరల్: గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ రాములు కోరారు. మంగళవారం మండలంలోని రంగాపూర్‌లో ఎంపీ నిధులు రూ.15 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్యూనిటీ భవనాన్ని ఆయన పరిశీలించారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మిరపనారు ధ్వంసం



తాడూరు: మిరప నారుకు కలుపు నివారణ మందు పిచికారీ చేసి నాశనం చేసిన ఘటన మంగళవారం యంగంపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నర్సారావు రూ. 20 వేల పెట్టుబడితో 30 ప్యాకెట్ల విత్తనాలతో మిరప నారు పోసుకున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు మిరపనారుపై కలుపు నివారణ మందును పిచికారీ చేసి నాశనం చేశారని రైతు ఆరోపించారు. ఈమేరకు రైతు నర్సారావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నీట్ విద్యార్థికి అభినందన

పెంట్లవెల్లి: మండల కేంద్రానికి చెందిన ఏటూరి వెంకటస్వామి కూతురు ఏటూరి హర్షిత నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చడంతో మంగళవారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేష్, సర్పంచ్ తిరుపాటి నాగరాజు, కోఆప్షన్ మెంబర్ మతీన్, విజయరామారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

కల్వకుర్తిరూరల్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహించారు. మంగళవారం విజేతలకు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ మెడల్స్‌ను అందజేసి సన్మానించారు. 9వ తరగతికి చెందిన నిఖిత టాపర్‌గా నిలిచింది. లక్ష్మి, రాఘవేందర్, డాక్టర్ శ్రీను, విజయభాస్కర్, శోభన్ బాబు, అశోక్, ఉస్సేన్, రాజేందర్ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్య

ఊర్కొండ: వేసిన పంట సరిగా పండక, ఇంటి నిర్మాణానికి చేసిన అప్పు తీర్చలేక మనస్తాపానికి గురై పురుగుల మందుతాగి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మాదారంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ లెనిన్ వివరాల ప్రకారం.. మాదారం గ్రామానికి చెందిన శ్రీశైలం(45) తనకున్న రెండెకరాలతో పాటు మరో ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఇంటి పునర్నిర్మాణానికి మూడు లక్షలు అప్పు చేశాడు. ఈ విషయంలో భార్యాభర్తలకు నిత్యం గొడవ జరిగేది. విసిగిపోయిన శ్రీశైలం సోమవారం సాయంత్రం పాలు పిండేందుకు పొలానికి వెళ్లాడు. అక్కడే ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి రాక పోవడంతో పొలానికి వెళ్లి చూడగా ఆయన పురుగు మందు తాగినట్లు గమనించారు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. ఆయన భార్య దయ్యాల రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

జయహో!



కొల్లాపూర్‌లోని తన నివాసం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి



కల్వకుర్తిలో సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



జిల్లా పరిషత్ కార్యాలయంలో ..

జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో ఆయా శాఖ అధికారులు జాతీయజెండాను ఎగురవేశారు. అచ్చంపేట రూరల్ పరిధిలోని నలమలలో ఎంపీ రాములు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరయ్యారు. విద్యార్థులు నిర్వహించిన ప్రభాతభేరిలో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణతో అలరించారు. కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, మాజీమంత్రి జూపల్లి కృష్ణారావు వారి నివాసాల వద్ద జెండా ఎగురవేశారు. నాగర్‌కర్నూల్, కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట మర్రి జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బ్రిలియంట్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ శాంతాకుమారి వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గం సభ్యుడు దిలీప్ హాజరయ్యారు.

– సాక్షి, నెట్‌వర్క్



అచ్చంపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ బాలరాజు, ఎంపీ రాములు



బల్మూర్‌లో ..



నాగర్‌కర్నూల్‌లో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



అమ్రాబాద్‌లో..



చారకొండలో..



వెల్దండలో..



ఊర్కొండలో..



కల్వకుర్తి కోర్టులో..



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..



లింగాలలో..



పెద్దకొత్తపల్లిలో..



తెలకపల్లిలో కోలాటం ఆడుతున్న విద్యార్థులు



బిజినేపల్లిలో బీజేపీ కార్యాలయం ఎదుట..



పెంట్లవెల్లిలో..



తాడూరులో..



మన్ననూర్‌లో ..



ఉప్పునుంతలలో..



కోడేరు పోలీస్‌స్టేషన్‌లో..



జిల్లా కేంద్రంలో బీజేపీ నాయకుల ర్యాలీ..



కల్వకుర్తిలోని పీఏసీఎస్ కార్యాలయంలో..

సులభ పద్ధతిలో బోధించాలి



స్కాన్ అంగ్ లెర్న్‌పై అవగాహన కల్పిస్తున్న రాఘవేందర్‌రెడ్డి

వెల్దండ: విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చౌదర్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కాన్ అంగ్ లెర్న్ వినూత్న కార్యక్రమం తీసుకొస్తామన్నారు. వచ్చే నెలల్లో 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లిష్, తెలుగు మీడియాల్లో పుస్తకాలను ముద్రించి అందిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలమ్మ, హెచ్‌హెం ఆనంద్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.30 వేల విరాళం



విరాళం అందజేస్తున్న సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు

వెల్దండ: మండలంలోని నారాయణపూర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న హన్మాన్ దేవాలయ నిర్మాణానికి మంగళవారం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్‌రావు రూ.25వేలు, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ రూ.5వేల చొప్పున విరాళాలను సర్పంచ్ అంజినాయక్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేత

లింగాల: మండల కేంద్రంతో పాటు అంబట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022–23 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ జీపీఏ సాధించిన విద్యార్థులకు దాతలు మంగళవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అంబట్‌పల్లి పాఠశాలకు చెందిన శివ నర్సింహా, మగధీర, శివ, అనూష్, నాగమణిలకు గ్రామ వాసి, రంగారెడ్డి జిల్లా పరిశ్రమల శాఖ ఎండీ జంబుల రాజేశ్వర్‌రెడ్డి రూ. 12 వేలు, ఓయూ ప్రొఫెసర్ కాశీం రూ. 25 వేలను పంపిణీ చేశారు. అదే విధంగా లింగాల పాఠశాలకు చెందిన తేజస్వి, యోగితకు రూ.1116ల చొప్పున దాత తారాబాయి నగదును అందజేశారు. 2021–22లో ఉత్తమ జీపీఏ సాధించిన రేణుకుమార్, నిఖిత, మనీష, తేజస్వినికి మానుపాటి కృష్ణమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా మానుపాటి పర్వతాలు రూ.1,000 చొప్పున అందజేసి అభినందించారు. దాతలకు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తాహెర్‌పాషా, శేఖర్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ రవిశంకర్, జనార్దన్, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



అంబట్‌పల్లి పాఠశాలలో విద్యార్థులకు నగదు అందజేస్తున్న దాతలు



పెద్ద కొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి: 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 9.5 సాధించిన నాగరాజుకు ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్ రూ.10 వేల నగదు, మెమెంటోలను ఎంపీపీ చాంబర్‌లో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మద్దిలేటి, సాయిరాం, రమేశ్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశవర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కళావతి, చెన్నమ్మలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతరం పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు వర్దం పర్వతాలు, పొదిల రామయ్య, ఆశా వర్కర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, లక్ష్మి, చంద్రకళ, కృష్ణవేణి, అనురాధ, భాగ్యలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళావతి

తహసీల్దార్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: నూతనంగా కల్వకుర్తి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాజేందర్‌రెడ్డిని మంగళవారం కార్యాలయంలో మండల, పట్టణ రేషన్ డీలర్లు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు దస్తగిరి, శ్రీధర్, వీరేందర్, రాములు నాయక్, రాజు పాల్గొన్నారు.

తాడూరు: తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన హెచ్ ప్రమీలను మంగళవారం ఎంపీపీ శ్రీదేవి, వైస్ ఎంపీపీ శివలీల, ఎంపీటీసీ సంద రేణుకలు సన్మానించారు. ధరణిలో రైతులకు సంబంధించిన సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని త్వరగా పరిష్కరించాలని కోరారు.



తాడూరు తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ



కల్వకుర్తిలో..

ఘనంగా మైసమ్మ ఆలయ వార్షికోత్సవం



అన్నదానంలో పాల్గొన్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని గాంధీనగర్‌లో నిర్మించిన మైసమ్మ దేవాలయ 9వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ తదితరులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ రాఘవేందర్ గౌడ్ సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, డీఎస్పీ పార్థసారథి, దేవాలయ కమిటీ సభ్యులు దుర్గా ప్రసాద్, బాబీదేవ్, వివేకానంద, నర్సింహా, రాజేశ్‌చారీ, శ్రీకాంత్ తదితరులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా కేంద్రంలోని శ్రీనగర్‌కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి గౌతమ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మంగళవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

బీటీ రోడ్డు నిర్మాణంపై హర్షం

బల్మూర్: మండలంలోని రామాజిపల్లి స్టేజీ నుంచి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించి ఇబ్బందులు తొలగించిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు మంగళవారం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సమితి మండల అధ్యక్షుడు వెంకటయ్య, సర్పంచ్ బాలస్వామి, డిప్యూటీ సర్పంచ్ బాబులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు సన్మానం



చారకొండ: మండలంలోని చంద్రాయన్‌పల్లిలో గురుకుల పాఠశాలలో సీటు సాధించిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, సర్పంచ్ వసంత సాంబయ్య గౌడ్ సన్మానించారు. ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

ఆర్థిక సాయం

చారకొండ: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన షేక్ సర్దార్ మంగళవారం కల్వకుర్తిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.